# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దినపత్రిక

TELUGU DAILY NEWS PAPER

సంపుటి:04 సంచిక: 56 సోమవారం 06.04.2026 పేజీలు: 08

Published By: Hydarabad - Rangareddy - sangareddy - Medak Nalgonda - warangal - Mahabubnagar - Karimnagar




ఆకాశవీధిలో అందాల సోమశిలను చూస్తూ.. నల్లమల సోయగాలు, కృష్ణా నది హొయలను ఆస్వాదిస్తూ శ్రీశైలం వెళ్లి.. మల్లన్న, భ్రమరాంబికా దేవిని దర్శించుకునేలా తెలంగాణ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ నెల 9వ తేదీ నుంచి ఈ సరికొత్త హెలీ టూర్ ప్యాకేజీని అందుబాటులోకి తీసుకురాబోతోంది. దీనికోసం ప్రత్యేకంగా రెండు ప్యాకేజీలు ఉండబోతున్నట్టు తెలుస్తోంది. బెల్–407 హెలికాప్టర్లతో ఈ హెలి రైడ్ ఉండబోతోంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు చదివి తెలుసుకుందాం.

• ఆకాశవీధిలో..

# తెలంగాణలో హెలీ టూర్!

**హెలికాప్టర్‌లో శ్రీశైలం, సోమశిల ప్రయాణం..**

**హైదరాబాదీలకు మరిచిపోలేని అనుభూతి**

- ప్రత్యేక ప్యాకేజీలు ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం
- ప్రైవేటు కంపెనీలతో నిర్వహణకు ప్లాన్
- ఒక్కరోజు ఒక్కొక్కరికీ ₹1,10 లక్షలు
- బెల్ 407 హెలికాప్టర్‌తో సేవలు
- కొల్లాపూర్ ప్రాంతానికి పర్యాటకసొబగులు
- తెలంగాణ టూరిజానికి సరికొత్త రూపు

4

## రెండు రోజుల.. ప్రత్యేక ప్యాకేజీ

రెండు రోజులు టూర్ ప్లాన్ చేసుకున్న వారి కోసం రెండు రోజుల ప్యాకేజీ కూడా అందుబాటులో ఉంటుంది. ఇందులో సోమశిల, శ్రీశైలంలో బస, భోజన సదుపాయాలు కల్పిస్తారు. ఆలయాల్లో వీఐపీ దర్శనం ఏర్పాటు చేస్తారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే పర్యాటకుల కోసం హైదరాబాద్‌లో అదనపు వసతి సదుపాయం కూడా అందించేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. ఈ రెండు రోజుల టూర్ ప్యాకేజీ ధర ఒక్కొక్కరికి సుమారు ₹1,40,000గా ఉండనుంది.

# హైకోర్టు జోన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన



హైదరాబాద్; తెలంగాణ కెరటం: రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పరిధిలోని బుద్వేల్‌లో నిర్మించనున్న హైకోర్టు జోన్-- భవనానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమానికి సుప్రీంకోర్టు, హైకోర్టుకు చెందిన పలువురు న్యాయమూర్తులు హాజరయ్యారు. సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో రూపుదిద్దుకుంటున్న ఈ కొత్త ప్రాంగణంలో అత్యాధునిక సౌకర్యాలతో కోర్టు గదులు, డిజిటల్ లైబ్రరీలు, పరిపాలనా విభాగాలు ఏర్పాటు చేయనున్నారు. ప్రాజెక్టు రెండో దశలో న్యాయమూర్తుల నివాస గృహాలను కూడా నిర్మించనున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. ప్రస్తుత అవసరాలకు హైకోర్టు సరిపోవడం లేదు. అలాగే ప్రస్తుతం ఉన్న హైకోర్టు భవనానికి హెరిటేజ్ గుర్తింపు ఉంది. చరిత్రను కాపాడుకుంటూ కొత్త భవన సముదాయం నిర్మిస్తున్నామన్నారు. రాబోయే వందేళ్ల వరకు ప్రజలు వచ్చేలా హైకోర్టు నిర్మాణం ఉండబోతోందన్నారు. న్యాయశాఖకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఫస్ట్ డిసిషన్ హైకోర్టు నిర్మాణంపైనే తీసుకున్నామని వచ్చే ఏడాది డిసెంబర్ లోపు హైకోర్టు జోన్ -2 నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. లెజిస్లేచర్, ఎగ్జిక్యూటివ్, జ్యుడీషియరీ వ్యవస్థలు స్వతంత్రంగా పని చేస్తాయన్నారు. ప్రజాస్వామ్యంలో న్యాయం కీలకమైన మూలస్తంభం. న్యాయ వ్యవస్థ పట్ల ప్రభుత్వానికి అపారమైన గౌరవం ఉందన్నారు. ఇండియాలోని హైకోర్టు భవనాలతో పోల్చితే అతి పెద్ద భవనంగా ఇది నిలుస్తుందన్నారు.

## జిల్లా కేంద్రంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

2

# సారీ చెప్పినా సీఎంను వదిలిపెట్టం: రాహుల్ గాంధీ



హైదరాబాద్: తెలంగాణ కెరటం: అస్సాం ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం హిమంత బిశ్వశర్మ క్షమాపణలు చెప్పినా వదిలిపెట్టమని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హిమంతను దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన సీఎంగా విమర్శించారు. రాష్ట్రంలో ద్వేష రాజకీయాలు పెరిగాయని, బీజేపీ ప్రభుత్వాన్ని ఢిల్లీ నుంచి నియంత్రిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ప్రజలకు న్యాయం చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు."అస్సాంకు చెందిన దివంగత గాయకుడు జుబిన్ గర్గ్.. రాష్ట్ర ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు తన జీవితాంతం కృషి చేశారు. ఆయన ఎవరితోనూ దురుసుగా ప్రవర్తించలేదు. మా పార్టీ భావజాలం కూడా అలాంటిదే. ద్వేషానికి వ్యతిరేకంగా ప్రేమను పంచడమే మా సిద్ధాంతం. మేం అధికారంలోకి వస్తే.. జుబిన్ మృతి కేసులో నిందితులను 100 రోజుల్లోగా శిక్షిస్తాం" అని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని ఆరు సామాజిక వర్గాలకు ఎస్టీ హోదా ఇస్తామని, తేయాకు కూలీలకు రోజుకు రూ.450 చెల్లించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌పై దాడి!

- ★అద్దాలను ధ్వంసం చేసిన కాంగ్రెస్ నాయకులు
- ★ఇది సీఎం చేయించిన దాడే.. : హరీశ్‌రావు
- ★దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్




గజ్వేల్ :తెలంగాణ కెరటం:సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో గల ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌పై శనివారం దాడి జరిగింది. ఈ ఘటనలో కార్యాలయ ముఖద్వారం వద్ద అద్దాలు ధ్వంసమయ్యాయి. క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఫొటో పెట్టడానికి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులే దాడి చేసినట్టు బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఆఫీసులో సీఎం చిత్రపటాన్ని బిగించేందుకు సంబంధిత శాఖ అధికారులతో చర్చించి పంపించకుండా నేరుగా వచ్చి అద్దాలు ధ్వంసం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై బీఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దాడి చేసిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**దాడిని ఖండిస్తున్నాం..:ఎమ్మెల్యే హరీశ్‌రావు**

గజ్వేల్‌లో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌పై దాడి ముమ్మాటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగినదేనని, ప్రజాస్వామ్యంపై సీఎం చేయించిన దాడి అని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అధికార మదంతో విర్రవీగుతూ.. సోయి మరచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోందన్నారు. ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాలపైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్టా.. లేనట్టా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులపై దాడులు, ప్రజాసంఘాలపై దాడులు, మీడియాపై దాడులు.. నిత్యకృత్యం కావడం సిగ్గుచేటన్నారు.

శాంతిభద్రత లను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రయివేట్ సైన్యంలా మారిపోయిందా? ఎందుకు అడ్డుకోవడం లేదు? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం, మంత్రులు ఇతర రాష్ట్రాల్లో పొలిటికల్ టూర్లు చేస్తూ ఇక్కడ పాలనను గాలికి వదిలేశారా..? ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఉంటే.. ఇక్కడ పాలనను ఎవరు చూస్తారు? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కార్యాలయాలపై దాడులు చేయాలని సందేశాలు ఇచ్చారా? కాంగ్రెస్ నాయకులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారా? అని నిలదీశారు. ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి.. ఇప్పుడు ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

"మీ అణచివేతలకు, నిర్బంధాలకు, దాడులకు బీఆర్ఎస్ పార్టీ అదరదు.. మేము బెదిరిపోం" అని అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడులు జరిపిన వారిని గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని రాష్ట్ర డీజీపీని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## బాబూ జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలలో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**వాస్తవ** తెలంగాణ కెరటం:కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఆదివారం బాబూ జగ్జీవన్ రామ్ గారి 119 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాలంరాయి చౌరస్తాలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు గారితో పాటు కలిసి పాల్గొని జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అలాగే నియోజకవర్గంలో పలు చోట్ల చోట్ల నిర్వహించిన జయంతి వేడుకలలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని వారి విగ్రహాలకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు ఋషులు అవుతారనడానికి బాబూ జగ్జీవన్ రామ్ గారే నిదర్శనమని , అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆజన్మాంతం పనిచేసిన ధీరుడని, అంటరాని తనానికి వ్యతిరేకంగా విద్యార్థి దశ నుంచే ఉద్యమాలు చేసి జన చైతన్యం తెచ్చిన సామాజిక సంస్కర్తని ,దేశ ఉప ప్రధానిగా, సుదీర్ఘకాలం పార్లమెంటేరియన్ గా పనిచేసి చట్టసభల్లో తన సత్తా చూపిన ఆయన ఆఖరి క్షణం వరకు దళిత జాతి సముద్ధరణ కోసమే పరితపించారని ఎమ్మెల్యే అన్నారు. ఈ జయంతి వేడుకలలో వీరితో పాటు తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ అన్వేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ లు రాగిరి ఆనంద్ బాబు, దేవేందర్ , మాజీ ఛైర్మన్, వైస్ చైర్మన్ లు కదిర్వన్, వేణు గోపాల్ రెడ్డి, బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జయ ప్రకాష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భవానీ, వైష్ణవి యాదవ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ 119వ జయంతి అదనపు కలెక్టర్ నగేష్



**మెదక్** తెలంగాణ కెరటం: మానవతావాది, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమతావాది డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించే విధంగా లక్ష్యంతో ముందుకుపోవాలని అదనపు కలెక్టర్. నగేష్ పిలుపునిచ్చారు. ఆది వారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉత్సవాల కమిటి అధ్యక్షులు సంజీవ్ డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అదనపు కలెక్టర్ బాబూ జగజ్జీవన్ రాం జయంతి సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు తో కలిసి మహనీయుల విగ్రహానికి పూలమాలలు,సమర్పించి జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా నివాళులర్పించారు.బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకల సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆటపాటలతో పండుగ వాతావరణం కల్పించారు.ఈ సందర్భంగా అదరపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రిజర్వేషన్లతో విద్యలో రాణించాలని, విద్యతోనే ఏదైనా సాధ్యపడుతుందని ఆనాడే ఆలోచించిన గొప్ప వ్యక్తి అన్నారు. సమతా దివాన్ గా పిలుచుకుంటున్న బాబూ జగజ్జీవన్ రామ్ జీవితం బడుగు బలహీన వర్గాలలో స్ఫూర్తి నింపాలని ఆకాక్షించారు. మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు స్వయంగా బాబూ జగజ్జీవన్ రామ్ జీవిత చరిత్రను తమ కవితల ద్వారా తెలియజేశారు. బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహా ఏర్పాటులో స్థానిక మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు గారితో సంప్రదించి తద్వారా చర్యలు చేపడతామన్నారు.ఎస్సీ సామాజిక వర్గ మండల స్థాయి నాయకులకు సన్మాన కార్యక్రమం నిర్వహించి అంతకు ముందు కుల సంఘం నాయకులు బాబూ జగజ్జీవన్ రామ్ స్ఫూర్తిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు,తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డిఎస్పి ప్రసన్నకుమార్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు దొంతి నరేందర్, కార్యదర్శి రాజ్ కుమార్ ఉత్సవ కమిటీ చైర్మన్ డి సంజీవ్, వైస్ చైర్మన్ జి. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దురూ ప్రసాద్, ఎమ్మార్పీఎస్ బాలరాజు, వివిధ సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## రాత్రి 11లోపు దుకాణాలు మూసివేయాలి... నిబంధనలు అతిక్రమిస్తే కేసులు: తప్పవు డీఎస్పీ ప్రసన్న కుమార్



**మెదక్** తెలంగాణ కెరటం:మెదక్ డివిజన్ పరిధిలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా రాత్రి 11 గంటలలోపు అన్ని దుకాణాలు, వ్యాపార సంస్థలు మరియు ఇతర ఎస్టాబ్లిష్మెంట్లు తప్పనిసరిగా మూసివేయాలని మెదక్ డీఎస్పీ శ్రీ ప్రసన్న కుమార్ గారు స్పష్టం చేశారు. భద్రతాపరమైన అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.రాత్రి 11 గంటల అనంతరం పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తారని, ఆ సమయంలో తెరిచి ఉన్న దుకాణాలు లేదా సంస్థలు గుర్తిస్తే సంబంధిత యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయబడతాయని పేర్కొన్నారు.ప్రజలు, వ్యాపారులు పోలీస్ శాఖతో సహకరించి ఈ నియమాలను కచ్చితంగా పాటించాలని, అందరూ కలిసి మెదక్ పట్టణంలో శాంతిభద్రతలను కాపాడాలని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## జిల్లా కేంద్రంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ , మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక భూపతి రాజు,అదనపు కలెక్టర్ నగేష్ , డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు కుల సంఘం నాయకులు



**మెదక్** తెలంగాణ కెరటం:బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఆదివారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మెదక్ జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రామ్ దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహానేత అని కొనియాడారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. దళితుల అభ్యున్నతి కోసం ఆయన చేసిన త్యాగాలు, సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఆయన నిబద్ధత, నిజాయితీ, ప్రజాసేవా తపన ప్రతి నాయకుడికి ఆదర్శమని, యువత ఆయన జీవితం నుండి స్ఫూర్తి పొందాలని సూచించారు. దేశ ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలను ఎప్పటికీ మరువలేమని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు,తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ డి సంజీవ్, వైస్ చైర్మన్ జి. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దురూ ప్రసాద్, ఎమ్మార్పీఎస్ బాలరాజు, వివిధ సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల బియ్యం తూకాల పరిశీలించిన కలెక్టర్ ప్రతిమ సింగ్

**అత్యంత పారదర్శకంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు మూడు నెలల రేషన్ పంపిణీ జిల్లాలో 520 రేషన్ దుకాణాలు**

**ఏప్రిల్, మే, జూన్ (3) నెలల రేషన్ సరఫరా – ఈ నెల 30 వరకు పంపిణి మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**




**మెదక్** తెలంగాణ కెరటం:మెదక్ జిల్లాలో చౌక దుకాణాల పనితీరు ఆదర్శంగా ఉందని నిత్యావసర వస్తువుల పంపిణీలో పారదర్శకత, జవాబుదారీతనం క్షేత్రస్థాయిలో కనవడుతుందని,విడీఎన్ ప్రయోజనాలు పారదర్శకంగా, సమర్థవంతంగా ఉద్దేశించిన లబ్ధిదారులకు చేరేలా చూడటం కోసం పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని ప్రజలు ఎలాంటి వదంతులు అసత్య ప్రచారాలు నమ్మకుండా ప్రశాంతంగా తమకు లభ్యమయ్యే మూడు నెలల రేషన్ ఈ నెల 30 వరకు పొందాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారు.జిల్లా కేంద్రంలోని పత్తి నగర్ ప్రాంతంలో షాప్ నెంబర్ -04 చౌక ధరల దుకాణాన్ని కలెక్టర్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, పౌరసరఫరాల ఇన్స్పెక్టర్ నరసింహులు, సిబ్బంది నాగరాజు, తో కలిసి ఆదివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్టాక్ ను తూకాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు లబ్ధిదారులతో సంభాషించారు. చౌక ధరల దుకాణాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని లబ్ధిదారులు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్డులు కలిగిన ప్రతి కుటుంబానికి నిత్యావసర వస్తువుల పంపిణీ జరగాలని ఆదేశించారు. లబ్ధిదారులు లేవనెత్తిన ఏవైనా సమస్యలు లేదా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత రెవెన్యూ సిబ్బంది సివిల్ సప్లై సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహణ



**సంగారెడ్డి,**తెలంగాణ కెరటం: భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు జిల్లాలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్, శాసనసభ్యులు చింతా ప్రభాకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు తదితరులు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నటరాజ్ థియేటర్ సమీపంలో నిర్వహించిన జయంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ చిన్నతనం నుంచే కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి, ఉన్నత ఆలోచనలు, కష్టపడి పనిచేయడం, నిబద్ధతకు మారుపేరుగా నిలిచారని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు ఉండేలా కృషి చేసిన గొప్ప మహనీయుడని కొనియాడారు. విద్య ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, విద్యార్థులు కృషి చేసి జీవితంలో ఎదగాలని సూచించారు. యువత ఆయన చూపిన మార్గంలో నడిచి సమానత్వ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నదని, అందుబాటులో ఉన్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో యువత సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. బాబు జగ్జీవన్ రామ్ సమానత్వం, సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు, యువత ముందుకు సాగాలని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించి జిల్లాలో అర్హులైన వారు సద్వినియోగం చేసుకునేలా చూడాలని కుల సంఘాల ప్రతినిధులకు సూచించారు.జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ సాధకుడని తెలిపారు. దళితుల హక్కుల కోసం నిరంతరం పోరాడి, కేంద్ర మంత్రిగా పలు కీలక బాధ్యతలు నిర్వహించి దేశ అభివృద్ధికి విశేషంగా సేవలందించారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ పని చేస్తోందని తెలిపారు. సమానత్వ సమాజ నిర్మాణానికి ఆయన మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక సారథి కళాకారుల పాటలు ఆహూతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి అఖిలేష్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, యువత, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బాబు జగ్జీవన్ రాం 118వ జయంతి సందర్భంగా ఘన నివాళులు విగ్రహానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్





**సదాశివపెట** తెలంగాణ కెరటం:సంగారెడ్డి జిల్లా మహనీయుడు బాబు జగ్జీవన్ రాం 118వ జయంతి సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సంగారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన ఉన్న బాబు జగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రాం తన జీవితాంతం అణగారిన వర్గాల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, కేంద్ర మంత్రిగా ఉప ప్రధాని ఆయన దేశ నిర్మాణంలో చేసిన సేవలు అపారమని కొనియాడారుఅలాగే యువత బాబు జగ్జీవన్ రాం గారి ఆలోచనలు, విలువలను ఆదర్శంగా తీసుకుని సమాజానికి ఉపయోగపడేలా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ద్వారానే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ జిల్లా అధికారి అఖిలేష్ రెడ్డి ,పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు కార్యదర్శి నర్సింలు మాజీ కౌన్సిలర్ విష్ణు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## యాలను భవిష్యత్ తరాలకు అందించే విధంగా లక్ష్యంతో ముందుకుపోవాలని అదనపు కలెక్టర్. నగేష్ పిలుపునిచ్చారు



తెలంగాణ కెరటం:ఆది వారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉత్సవాల కమిటి అధ్యక్షులు సంజీవ్ డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అదరపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రిజర్వేషన్లతో విద్యలో రాణించాలని, విద్యతోనే ఏదైనా సాధ్యపడుతుందని ఆనాడే ఆలోచించిన గొప్ప వ్యక్తి అన్నారు. సమతా దివాన్ గా పిలుచుకుంటున్న బాబూ జగజ్జీవన్ రామ్ జీవితం బడుగు బలహీన వర్గాలలో స్ఫూర్తి నింపాలని ఆకాక్షించారు. మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు స్వయంగా బాబూ జగజ్జీవన్ రామ్‌జీవిత చరిత్రను తమ కవితల ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు,తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డిఎస్పి ప్రసన్నకుమార్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు దొంతి నరేందర్, కార్యదర్శి రాజ్ కుమార్ ఉత్సవ కమిటీ చైర్మన్ డి సంజీవ్, వైస్ చైర్మన్ జి. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దురూ ప్రసాద్, ఎమ్మార్పీఎస్ బాలరాజు, వివిధ సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయం అందజేసిన గోవర్ధన్ రెడ్డి




**గుమ్మడిదల,**తెలంగాణ కెరటం:గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి గ్రామంలో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు.బొంతపల్లి గ్రామానికి చెందిన ఎల్లకొల్ల ఎల్లయ్య, ఎల్లకొల్ల చిన్న నరసింహ, రామగళ్ళ రాజు, మరిగాని నరసింహ, నర్సాపురం లక్ష్మి లు తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న గోవర్ధన్ రెడ్డి, వెంటనే స్పందించి వారిని పరామర్శించారు.ఈ సందర్భంగా బాధితుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడంతో పాటు వైద్య చికిత్సల కోసం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సహాయం ద్వారా చికిత్స



పొందడానికి కొంత ఉపశమనం లభిస్తుందని తెలిపారు. అవసరమెనప్పుడు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని గోవర్ధన్ రెడ్డి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సిహెచ్ కుమార్ గౌడ్, కౌన్సిలర్లు సురభి కుమార్ గౌడ్, నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,మహేష్, సత్యనారాయణ, వినోద్ గౌడ్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

# సమాజం లో ప్రతీ ఒక్కరికీ సమాన హక్కులు ఉండాలని కృషి చేసిన నాయకుడు బాబు జగజ్జీవన్ రామ్ ...టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

### సంగారెడ్డి లో బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య, పరితోష్ పంకజ్




**సంగారెడ్డి,**తెలంగాణ కెరటం:భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు జిల్లాలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్ ,మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు తదితరులు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నటరాజ్ థియేటర్ సమీపంలో నిర్వహించిన జయంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ చిన్నతనం నుంచే కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి, ఉన్నత ఆలోచనలు, కష్టపడి పనిచేయడం, నిబద్ధతకు మారుపేరుగా నిలిచారని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు ఉండేలా కృషి చేసిన గొప్ప మహనీయుడని కొనియాడారు. విద్య ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, విద్యార్థులు కృషి చేసి జీవితంలో ఎదగాలని సూచించారు. యువత ఆయన చూపిన మార్గంలో నడిచి సమానత్వ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నదని, అందుబాటులో ఉన్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో యువత సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. బాబు జగ్జీవన్ రామ్ సమానత్వం, సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు, యువత ముందుకు సాగాలని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించి జిల్లాలో అర్హులైన వారు సద్వినియోగం చేసుకునేలా చూడాలని కుల సంఘాల ప్రతినిధులకు సూచించారు.జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ సాధకుడని తెలిపారు. దళితుల హక్కుల కోసం నిరంతరం పోరాడి, కేంద్ర మంత్రిగా పలు కీలక బాధ్యతలు నిర్వహించి దేశ అభివృద్ధికి విశేషంగా సేవలందించారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ పని చేస్తోందని తెలిపారు. సమానత్వ సమాజ నిర్మాణానికి ఆయన మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక సారథి కళాకారుల పాటలు ఆహూతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి అఖిలేష్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, యువత, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేట బాబు జగ్జీవన్ రాం 118వ జయంతి సందర్భంగా ఘన నివాళులు విగ్రహానికి పూలమాల నివాళుల అర్పించారు




**సదాశివపెట** తెలంగాణ కెరటం: సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో తెలంగాణ బాబు జగ్జీరా రాం 118 వ జయంతి వేడుకలు ఈఅసోసి యేషన్ చుక్కల నాగరాజ్ డిస్టిక్ ప్రెసిడెంట్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్ రావు కాంగ్రెస్ నాయకులు పెద్ద గొల్ల శేఖర్ వాడు కౌన్సిల్ సదాశివపేట.పట్టణంలోని బస్ స్టాప్ పక్కన ఉన్న బాబు జగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రాం తన జీవితాంతం అణగారిన వర్గాల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, కేంద్ర మంత్రిగా ఉప ప్రధాని ఆయన దేశ నిర్మాణంలో చేసిన సేవలు అపారమని కొనియాడారు నాయకులు కార్యకర్తల ఈ కార్య క్రమంలో పాల్గొన్నారు

## హామీలు అమలు చేయడం అభినందనీయం ఎమ్మెల్యే జిఎంఆర్




**పటాన్చెరు,**తెలంగాణ కెరటం: మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీని గెలిచిన వెంటనే అమలు చేయడం అభినందనీయమని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డ్ కౌన్సిలర్ సుల్తాన్పురం ఈశ్వరమ్మ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఏర్పాటు చేసిన రెండు రూపాయలకే మినరల్ వాటర్ ప్లాంట్ ను ఆదివారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ ఆయన మాట్లాడుతూ ఇస్నాపూర్ మున్సిపాలిటీలో ప్రజలు ఎంతో నమ్మకంతో బిఆర్ఎస్ పార్టీకి అధికారం అందించారని.. వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పరిష్కారానికి నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. అతి త్వరలో మున్సిపల్ పరిధిలో 15 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడమైనట్లు తెలిపారు. ప్రతి వార్డు అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుమలత, మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి. ఆయా వార్డుల కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ కెరటం
తెలుగు దిన పత్రిక
సోమవారం 06.04.2026

•ఆకాశవీధిలో..

# తెలంగాణలో.. హెలీ టూర్!

## హెలికాప్టర్‌లో శ్రీశైలం, సోమశిల ప్రయాణం..

హైదరాబాదీలకు మరిచిపోలేని అనుభూతి
ప్రత్యేక ప్యాకేజీలు ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం
ప్రైవేటు కంపెనీలతో నిర్వహణకు ప్లాన్
ఒక్కరోజు ఒక్కొక్కరికీ ₹1,10 లక్షలు
బెల్ 407 హెలికాప్టర్‌తో సేవలు
కొల్లాపూర్ ప్రాంతానికి పర్యాటకసొబగులు
తెలంగాణ టూరిజానికి సరికొత్త రూపు



### ఒకరోజు ప్యాకేజీ వివరాలు

ఒకరోజు ప్యాకేజీ ఎంపిక చేసుకున్నవారు ఉదయం హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరుతారు. మొదట సోమశిల ప్రాంతానికి చేరుకుని కృష్ణా నది పరిసరాలను వీక్షిస్తారు. అనంతరం లలితాంబిక సోమేశ్వర ఆలయంలో దర్శనం ఉంటుంది. ఆ తర్వాత శ్రీశైలం వెళ్లి భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనం పూర్తి చేసి అదే రోజు సాయంత్రానికి తిరిగి హైదరాబాద్‌కు చేరుకునేలా ప్రణాళిక రూపొందించారు. ఈ ప్యాకేజీ ధర ఒక్కొక్కరికి సుమారు ₹1,10,000గా నిర్ణయించారు.

### రెండు రోజుల ప్రత్యేక ప్యాకేజీ..

రెండు రోజులు టూర్ ప్లాన్ చేసుకున్న వారి కోసం రెండు రోజుల ప్యాకేజీ కూడా అందుబాటులో ఉంటుంది. ఇందులో సోమశిల, శ్రీశైలంలో బస, భోజన సదుపాయాలు కల్పిస్తారు. ఆలయాల్లో వీఐపీ దర్శనం ఏర్పాటు చేస్తారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే పర్యాటకుల కోసం హైదరాబాద్‌లో అదనపు వసతి సదుపాయం కూడా అందించేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. ఈ రెండు రోజుల టూర్ ప్యాకేజీ ధర ఒక్కొక్కరికి సుమారు ₹1,40,000గా ఉండనుంది.

### బెల్-407 హెలికాప్టర్‌తో సేవలు

ఈ యాత్ర కోసం బెల్ 407 మోడల్ హెలికాప్టర్‌ను వినియోగించనున్నట్లు సమాచారం. హైదరాబాద్‌కు చెందిన ఓ ప్రైవేట్ ట్రావెల్స్ సంస్థ ఈ సేవలను నిర్వహించనుంది. ప్రయాణీకుల భద్రత, సమయపాలనపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నట్లు అధికారులు తెలిపారు. తక్కువ సమయంలో సౌకర్యవంతంగా పుణ్యక్షేత్రాలను దర్శించుకునే అవకాశం కల్పించడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యంగా చెబుతున్నారు.



### కొల్లాపూర్ ప్రాంతానికి పర్యాటక గుర్తింపు

హెలీ టూరిజం ప్రాజెక్ట్ ద్వారా తెలంగాణ పర్యాటక రంగానికి కొత్త ఊపు రానుందని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ముఖ్యంగా కొల్లాపూర్ ప్రాంతాన్ని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. హెలికాప్టర్ సేవలు ప్రారంభమైతే సోమశిల, శ్రీశైలం ప్రాంతాలకు దేశ విదేశాల నుంచి పర్యాటకులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

తెలంగాణ కెరటం:

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

## పటాన్చెరులో ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జీఎంఆర్






**పటాన్చెరు,** తెలంగాణ కెరటం: భారత మాజీ ఉప ప్రధాని, దేశంలో సామాజిక న్యాయ సాధనకు అవిరళ కృషి చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం పటాన్చెరు పట్టణంలోని ఆయన కాంస్య విగ్రహానికి స్థానిక మాజీ ప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహనేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు.

# రూ.225కోట్లతో బాసర ఆలయ అభివృద్ధి

**పనులకు రేపు ముఖ్యమంత్రి శంకుస్థాపన**
**ఆలయాల పరిసరాల్లో తిరుమల తరహా నిబంధనలు**
**సంప్రదాయాలకనుగుణంగా మాస్టర్ ప్లాన్**
**జ్ఞానసరస్వతి దేవాలయ అభివృద్ధిపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి**



హైదరాబాద్:తెలంగాణ కెరటం: రాష్ట్రంలో ప్రముఖ ఆలయాల పరిసరాల్లో తిరుమల తరహా నిబంధనలు అమలు చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సంప్రదాయాలను, శాస్త్రాలను పరిగణనలోకి తీసుకుని భక్తుల విశ్వాసాలకు పెద్దపీట వేస్తూ.. బాసర ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. శనివారం హైదరాబాద్, జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో బాసర జ్ఞాన సరస్వతి దేవాలయ అభివృద్ధి పనులపై సీఎం సమీక్ష నిర్వహించారు. తొలుత బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రికి వివరించారు. బాసర ఆలయ అభివృద్ధి పనులకు రూ. 225 కోట్లు వ్యయమవుతుందని అంచనా వేశారు. ఈ అభివృద్ధి పనులకు ఈనెల 6న సీఎం శంకుస్థాపన చేసేలా ప్లాన్ చేశారు. మాస్టర్‌ప్లాన్‌ను పరిశీలించిన సీఎం పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ బాసర ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భవిష్యత్తు అవసరాలు, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రోడ్లు నిర్మించాలని అన్నారు. రాజకీయ పార్టీల సభలు, జెండాలు, ప్రదర్శనలు లేకుండా ఆధ్యాత్మికతకు పెద్దపీట వేయాలని సూచించారు.

**సకల సౌకర్యాలతో మాస్టర్ ప్లాన్**

అభివృద్ధి పనుల సమయంలో ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా నిబంధనలు కఠినతరం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆలయ ప్రాంగణం భవిష్యత్తులో భారీ వృక్షాలతో అలరారేలా అవసరమైన మొక్కలు నాటాలని సూచించారు. ఆలయం సమీపంలో హెల్త్ సెంటర్ నిర్మించాలని ఆదేశించారు. పుష్కరాలు, ఇతర ఉత్సవాల రోజుల్లో అక్కడ తగిన సంఖ్యలో వైద్యులు, వైద్య సిబ్బంది ఉండి భక్తులకు సేవలు అందించేందుకు అనువుగా నిర్మించాలని సూచించారు. ఎంతటి ప్రముఖుల వాహనాలైనా ఆలయ ప్రాంగణానికి బయటే నిలిచిపోవాలన్నారు. ఆలయ ప్రాంగణంలోకి కేవలం ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) ద్వారానే చేరుకునేలా చూడాలని ఆదేశించారు. ఇందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. వాహనాల పార్కింగ్ ప్రదేశంలో సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేయాలని కోరారు. అభివృద్ధి పనుల నాణ్యతలో రాజీపడితే ఏ మాత్రం సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డిది బోగస్ ప్రచారం

**ఇక్కడ హామీలకు దిక్కులేదు..కేరళంలో అవాకులు చవాకులు**
**కేరళంలో ఆదర్శవంతమైన పాలన**
**విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి**
**సుప్రీం తీర్పు మత స్వేచ్ఛకు భంగం**
**సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ**

నిజామాబాద్ :తెలంగాణ కెరటం: రాష్ట్రంలో ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి వాటిని అమలు చేయడం లేదు కానీ..కేరళంలో అమలు చేస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళంలో ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధికి, రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో కొనసాగుతున్న అభివృద్ధికి కనీస పొంతన లేదని వివరించారు. అయినా రేవంత్ రెడ్డి అక్కడకు పోయి అవాకులు చవాకులు పేలుతున్నారని విమర్శించారు. బోగస్ ప్రచారం చేస్తున్న బోగస్ ముఖ్యమంత్రి అని ఎద్దేవా చేశారు. శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో విలేకరుల సమావేశంలో జాన్‌వెస్లీ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు నెలకు రూ.2500, వ్యవసాయ కార్మికులకు, కౌలు రైతులకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సాయం, కళ్యాణలక్ష్మి కింద తులం బంగారం, 2 లక్షల ఉద్యోగాల కల్పన, పేదలకు ఇండ్ల నిర్మాణం, పట్టణ ప్రాంతంలో ఉపాధి హామీని అమలు చేయడం, ఎస్సీ, ఎస్టీలకు దళితబంధు కింద రూ.12 లక్షల హామీల్లో ఒక్కటీ అమలు చేయలేదని వివరించారు. కానీ ఆరు గ్యారంటీలు ఇక్కడ అమలు చేస్తున్నట్టు కేరళలో ప్రచారం చేయడం.. ప్రజలను మోసం చేయడమే అవుతుందని అన్నారు. కేరళంలో సీపీఐ(ఎం) నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం పేదలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దిందని చెప్పారు. దేశంలో కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి ఘనత సాధించిన దాఖలాలు లేవన్నారు.తెలంగాణలో 76 శాతం అక్షరాస్యత ఉంటే కేరళంలో 100 శాతం ఉందని, పట్టణ ప్రాంతాల్లో సైతం ఉపాధి హామీ అమలు చేస్తోందని వివరించారు. విద్యా, వైద్యం పూర్తిగా అక్కడ ఉచితమని, ఇక్కడ వ్యాపారంగా మార్చారని అన్నారు. సామాజిక న్యాయంలో, మత సామరస్యం పాటించడంలో, దోపిడీ వ్యవస్థను అరికట్టడంతో కేరళం ఎల్డీఎఫ్ ప్రభుత్వం ఆదర్శంగా పని చేస్తోందని, దళితులకు, అణగారిన తరగతుల వారిని పూజారులుగా నియమించిన ఏకైక రాష్ట్రం కేరళం అని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడం దారుణమని, దీనిపై హైకోర్టు విద్యార్థుల నుంచి వసూలు చేయాలని చెప్పడం విడ్డూరంగా ఉందని జాన్‌వెస్లీ అన్నారు. పేదలకు ఉచిత విద్య అందించాల్సి ఉండగా దాన్ని పూర్తిగా వ్యాపారంగా మార్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాల కల్పన కోసం నిరుద్యోగ జేఏసీ, డీవైఎఫ్ఐ ఉద్యమాలు చేస్తే అరెస్టులతో నిర్బంధిస్తున్నారని, వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీం తీర్పు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం దళితులు క్రైస్తవంలోకి మారినా వారిపై వివక్ష పోవడం లేదని, సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని జాన్‌వెస్లీ అన్నారు. ఆర్టికల్ 25 ప్రకారం మత స్వేచ్ఛ ఉందని, నచ్చిన మతాన్ని అనుసరించే అవకాశం ఉందని చెప్పారు. కానీ సుప్రీంకోర్టు తీర్పు మత స్వేచ్ఛకు భంగం కలిగించేలా ఉందన్నారు. దేశంలో మతం మారడం సాధ్యమవుతుంది కానీ కులం మారడం మాత్రం సాధ్యం కావడం లేదని, మతం మారినా వివక్ష.. దాడులు కొనసాగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన వర్షాలతో నిజామాబాద్ జిల్లాలో పసుపుతోపాటు వరి, ఇతర పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకట్, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, ఆశన్న, పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, కార్యదర్శివర్గ సభ్యులు పెద్ది వెంకట్‌రాములు, పల్లపు వెంకటేష్, శంకర్‌గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు గంగాధర్, సుజాత తదితరులు ఉన్నారు.

Edited, Printed Published & Owned by KUKKLA RAJU, Printed at: VARNITHA PRINTING PRESS, 3-22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL KAMAREDDY DISTRICT 503144. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE,RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR& MANAGING DIRECTOR KUKKLA RAJU. RNI NO TELTEL/2022/82307 Cell: 9032191112 Email: telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net